# తెదేపా గెలిచేదాకా ప్రచారం: బాలకృష్ణ

హైదరాబాద్, న్యూస్‌టుడే: తెదేపా గెలిచేదాకా తాను ప్రచారం చేస్తానని ప్రముఖ సినీనటుడు బాలకృష్ణ స్పష్టం చేశారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 13వ వర్ధంతి సందర్భంగా శనివారం ఎన్టీఆర్ ఘాట్‌కు చేరుకున్న బాలకృష్ణ ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ నెల 29న హిందూపురం నుంచి ప్రచారం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. అంతకు ముందు బాలకృష్ణ తన తండ్రి సమాధిపై పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు, బడుగు, బలహీనవర్గాల కోసం తపించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. సంక్షేమాన్ని మాటల్లో కాకుండా చేతల్లో చూపించిన మహనీయుడన్నారు.